

రావణబ్రహ్మపై లంబోదరుడు

వరసిద్ధుని ప్రత్యేక ఉత్సవాల్లో భాగంగా వినాయక స్వామి రావణబ్రహ్మ వాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. - 8లో



'పక్కా'గా పూర్తి చేయండి

పక్కా గృహ నిర్మాణాలు తప్పనిసరిగా పూర్తి చేయించాలని అధికారులను కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ ఆదేశించారు. - 8లో




డెంగీతో బాలిక మృతి

డెంగీ వ్యాధి బారిన పడి బాలిక మృతి చెందడంతో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. - 8లో









సూపర్ సిక్స్ పథకాలు కావాలంటే టీడీపీకి ఓటియ్యాలి. కేంద్ర ప్రభుత్వ నిధులను తీసుకొచ్చి చిత్తూరు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తాను. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. ఇంకా పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దుతాం. సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేసి తీరుతాం.

మే లో పూతలపట్టు, చిత్తూరు నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రచారంలో సీఎం చంద్రబాబు



ప్రతి ఇంటికీ మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తాం. అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్‌సిక్స్ హామీలన్నింటినీ తప్పకుండా నెరవేరుస్తాం.

గంగాధరనెల్లూరు నియోజకవర్గం ఎస్‌ఆర్‌పురం ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే థామస్



మహిళలు ఉచితం ప్రయాణించవచ్చు. మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించే వెసులుబాటు కల్పిస్తాం.

పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి



నిరుద్యోగులందరికీ తప్పనిసరిగా ఉద్యోగాలు కల్పిస్తాం. అప్పటివరకు ఉన్నత చదువు చదివిన ప్రతి యువకుడికీ ప్రతి నెలా రూ.3000 భృతిని అందజేస్తాం.

నగరి నియోజకవర్గం నిండ్ర మండలం ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

బాబు ష్యూరిటీ

- యువతకు 20 లక్షల ఉద్యోగాలు / నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి
- స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000
- ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం
- ప్రతి మహిళకి నెలకు రూ.1500 (19 సం॥ నుంచి 59 సం॥ వరకు)
- ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- నెలనెలా ఇంటివద్దకే రూ.4000 పింఛన్
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛన్
- జూలై 2024లో ఇంటివద్దకే రూ.7000 పింఛన్



ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా సరే వారందరికీ నగదు ఇస్తాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తల్లికి వందనం అనే పథకాన్ని తీసుకొస్తోంది. ఈ పథకాన్ని మహిళలందరూ నమ్మండి. నమ్మి ఓట్లు వేయండి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంట్లో ఉండే ప్రతి ఒక్క విద్యార్థికి రూ.15 వేలు అందజేస్తాం.

ఏప్రిల్ 20న పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లెలో ఎమ్మెల్యే మురళీమోహన్



రైతులకు ఎలాంటి కష్టం రానివ్వం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఇచ్చిన హామీలన్ని తప్పనిసరిగా అమలు చేస్తాం. ప్రతి రైతుకు ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి రూ.20 వేలు సాయం అందజేస్తాం.

ఏప్రిల్ 26న గుడిపాల మండలం ఎన్నికల ప్రచారంలో చిత్తూరుఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ నాయుడు

బాబు సూపర్ 6 ఎగవేతకు స్కెచ్!

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు ఎగనామం
- ప్రజల సంక్షేమం గాలికొదిలేసిన ప్రభుత్వం
- మాయా కూటమి గారడీలు ఆరంభం
- రేపటితో బాబు పాలనకు వంద రోజులు



ఎన్నికలు వచ్చాయంటే చాలు చంద్రబాబు గాల్లో అద్దాల మేడలు కట్టేస్తారు. అధికారంలోకి వచ్చాక ప్రజలను పక్కన పెట్టి తన నిజస్వరూపం చూపిస్తారు. ఈ సారీ అదే జరిగింది. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అంటూ ఊరూరా తిరిగి ఊదరగొట్టారు. ఆ పార్టీ నాయకులను ఇంటింటికీ పంపించి కరపత్రాలు పంచారు. అంతే అధికారం వచ్చింది. మేనిఫెస్టో మాయమైంది. అందులో చెప్పిన తొలి హామీ సూపర్ సిక్స్ ఎగవేతకు పక్కా స్కెచ్ వేసింది. ఈ నెపం గత ప్రభుత్వంపై వేసేలా ప్రణాళిక రచించింది. అంతే అసెంబ్లీ సాక్షిగా ఎన్నికల హామీలపై ముందుకెళ్లలేమంటూ ప్రకటించేసింది. మాయా కూటమి గారడీలు షురూ చేసింది. బాబు సీఎం కుర్చీలో కూర్చుని సెప్టెంబర్ 20 నాటికి 100 రోజులు పూర్తవుతున్నా హామీల ఊసెత్తలేదు.

చిత్తూరు కలెక్టరేట్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు పేర్లను మార్చేసింది. దీంతో ఇక పథకాలు అమలు చేసేందుకు రంగం సిద్ధమవుతోందన్న భావన కల్పించింది. వాస్తవంగా అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు రూ.20,000 మే నెలలోనే ఇవ్వాల్సి ఉన్నా ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తలేదు. అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం పీఎం కిసాన్ కింద రూ.2 వేలు మాత్రం అందించింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పంటలు పండించుకోవచ్చనుకున్న రైతులకు చివరకు అడియాశలే మిగిలాయి. గతంలో ఇదే సీజన్‌లో రైతులకు జిల్లాలో 79,617.7 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు, 15,029.6 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై అందజేసింది. వైఎస్సార్ రైతు భరోసా పథకంలో 4,28,033 రైతు కుటుంబాలకు 103.36 కోట్లను జూలైలో రైతుల ఖాతాల్లో జమచేసింది. ఇప్పుడు దేశానికి వెన్నుముక లాంటి రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారు. అమ్మ ఒడి పథకాన్ని తల్లికి వందనం అంటూ పేరు మార్చింది. ఆ తరువాత దీని గురించి ప్రస్తావనే లేదు. ఇటీవల పథకంలో ఒక్కరికే ఇస్తామంటూ జీవో విడుదల చేసింది. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో యూటర్న్ తీసుకుంది. ఇక ఏ పథకమూ ఇచ్చే పరిస్థితి లేదని, ఖజానా ఖాళీ అయిపోయిందంటూ జనాన్ని నమ్మించేందుకు ప్రయత్నం చేస్తోంది. అసెంబ్లీ వేదికగా సూపర్ సిక్స్‌పై ముందుకెళ్లలేమంటూ చంద్రబాబు ప్రకటించడం, దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలంటూ చెప్పి చేతులు దులిపేసుకున్నారు.

అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చిత్తూరు జిల్లా కేంద్రంలో అమ్మఒడిని అప్పటి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి, ఐదేళ్లపాటు నిరంతరాయంగా తల్లుల ఖాతాల్లో నగదు జమచేసింది.

ప్రతి నెలా రూ.1500కు అర్హులు

ఓబీసీ	1,98,987		
ఎస్సీ	1,25,897		
ఎస్టీ	48,984		
బీసీ–ఏ	38,789	బీసీ–సీ	84,562
బీసీ–బీ	74,895	బీసీ–డీ	17,844
మొత్తం	5,89,958		

రూ.1500 ఊసేలేదు



కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి మహిళకు రూ.1500 ఇస్తామన్నారు. ఆ హామీ గురించి ఇప్పటి వరకు పట్టించుకోలేదు. ఇప్పటికే వంద రోజుల అవుతోంది. ఎన్నికల సమయంలో ఒక విధంగా, ఇప్పుడు మరో విధంగా మాట్లాడుతున్నారు. పథకాల ఎగ్గొట్టాలని చూస్తున్నారు.

– ఫజానా, బంగారుపాళ్యం

ఫ్రీ బస్సు ఇంకెప్పుడు



అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. ఇప్పటికి వంద రోజులవుతోంది. ఈ పథకం గురించి చంద్రబాబూ మాట్లాడలేదు. వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేయాలి.

– గంగాబాయి, కార్వేటినగరం

ఉపాధి కార్యాలయంలో నమోదైన నిరుద్యోగుల వివరాలు

ఓబీసీ	65,101		
ఎస్సీ	28,452		
ఎస్టీ	16,850		
బీసీ–ఏ	8,474		
బీసీ–బీ	4,789	బీసీ–సీ	7,879
బీసీ–డీ	8,881		
మొత్తం	1,40,426		

తల్లికి వందనం..

ఓబీసీ	1,28,458		
ఎస్సీ	74,205		
ఎస్టీ	28,985		
బీసీ–ఏ	15,489	బీసీ–సీ	4,789
బీసీ–బీ	2,589	బీసీ–డీ	2,401
మొత్తం	2,48,500		

తల్లికి వందనం ఒకరికేనా?



ఎన్నికలకు ముందు ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అంత మందికి తల్లికి వందనం కింద రూ.15 వేలు చొప్పున ఇస్తామన్నారు. ఇప్పుడేమో ఒకరికే ఇస్తారని చెబుతున్నారు. ఎన్నికలప్పుడు ఒక మాట ఇప్పుడు ఒక మాట ఎందుకు చెప్పేది. ఈ ఏడాది బడులు తెరిచి రెండు నెలలు పూర్తి అవుతోంది. ఇస్తామన్న ఆ ఒక్కరికి కూడా ఇప్పటివరకు ఇవ్వలేదు. ఎప్పుడు ఇస్తారో చెప్పడంలేదు.

– శశికళ, కుప్పం

నిరుద్యోగ భృతి అందజేయాలి



ఉన్నత చదువులు చదివిన వారందరూ నిరుద్యోగ భృతి కోసం ఎదురు చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం వస్తే ఇంటికొక ఉద్యోగం ఖచ్చితంగా ఇస్తామన్నారు. ప్రతి నెలా రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారు.

– మోహన, చిత్తూరు

అన్నదాత సుఖీభవ

అన్నదాత సుఖీభవకు అర్హులు

ఓసీ		బీసీ–ఏ	13,510
1,45,856		బీసీ–బీ	2,568
ఎస్సీ	40,589	బీసీ–సీ	5,897
ఎస్టీ	19,895	బీసీ–డీ	1,535
మొత్తం	2,29,850		

అన్నదాతకు సుఖీభవ ఏదీ?



టీడీపీ అధికారంలోకి రాగానే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింది రూ.20 వేలు ఇస్తామని ప్రకటించింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. పెట్టుబడి సాయం ఎపుడు ఇస్తారో అని వేచి చూస్తున్నారు.


– రామచంద్రారెడ్డి, బంగారుపాళెం

గ్యాస్ సిలిండర్లు ఎప్పుడో?



కొత్త ప్రభుత్వం వచ్చిన వెంటనే ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారనుకున్నాం. ఇప్పటికి మూడు నెలలైంది. అయితే ఇంత వరకు వాటి గురించి ప్రస్తావనే లేదు. ఎన్నికలకు ముందు ప్రచారం చేశారు. ఇప్పుడేమో అసలు పట్టించుకోవడం లేదు.

– జీరా, కుప్పం



వైఎస్‌ఆర్‌సీపీ పాలన

సూపర్ హిట్

వైఎస్.జగన్ సర్కారు పాలన కులం, మతం,పార్టీ, వర్గం వంటి వ్యత్యాసం లేకుండా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను గడప వద్దకే అందించింది. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చి, మేనిఫెస్టోలో లేని హామీలను సైతం అమలు చేసి చూపించారు. కరోనా లాంటి సంక్షోభ సమయంలోనూ ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నవరత్నాల హామీలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసింది. జిల్లా వ్యాప్తంగా 28,13,013 మందికి రూ.8,635.23 కోట్లను సంక్షేమ పథకాల రూపంలో ఖర్చు చేసింది. నాన్ డీబీటీ రూపంలో 5,78,015 మందికి రూ.2,750.71 కోట్లను ఖర్చు చేసింది. మొత్తం ఐదు సంవత్సరాల్లో జిల్లాలోని 33,91,028 మందికి గాను రూ.11,385.94 కోట్లను వైఎస్సార్‌సీపీ సర్కారు గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా ఖర్చు చేసింది.

వైఎస్సార్‌సీపీ పాలనలో 2023-24లో చిత్తూరు జిల్లాలో అమలైన సంక్షేమ పథకాల వివరాలు

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	జమచేసిన మొత్తం (రూ.కోట్లల్లో)
వైఎస్‌ఆర్ రైతుభరోసా	2,26,960	163.61
వైఎస్‌ఆర్ సున్నా వడ్డీ	1,08,927	216.88
ఉచిత పంటల బీమా	49,298	4.99
పంట రుణాలు	15,076	36.66
యంత్ర సేవా పథకం	524 గ్రూపులకు	134.23
వైఎస్‌ఆర్ ఆరోగ్య శ్రీ	42,908	125.61
వైఎస్‌ఆర్ ఆసరా (రూరల్)	2,70,197	568.51
వైఎస్‌ఆర్ పింఛను కానుక	10,03,635	2065.07
వైఎస్‌ఆర్ బీమా	15,879	125.68
వైఎస్‌ఆర్ చేయూత (రూరల్)	172616	323.66
జగనన్న తోడు	39004	44.45
బైజూస్ ట్యాబ్‌లు	22,458	254.28
జగనన్న విద్యాదీవెన	42,991	135.89
జగనన్న వసతి దీవెన	41,313	123.28
వైఎస్‌ఆర్ నేతన్న నేస్తం	132	2.58
అమ్మఒడి	1,52,542	228.81
వైఎస్‌ఆర్ వాహనమిత్ర	6454	58.97
జగనన్న పాలవెల్లువ	8,989	12.38
వైఎస్‌ఆర్ జలకల	198	2.35
వైఎస్‌ఆర్ క్రాప్ ఇన్సూరెన్స్	49,298	9.93
జగనన్న గోరుముద్ద	1,64,051	298.48
విద్యాకానుక	1,69,087	33.20
వైఎస్‌ఆర్ కాపు నేస్తం	6656	48.79
జగనన్న చేదోడు	8,226	87.98
వైఎస్‌ఆర్ ఈబీసీ నేస్తం	22,745	124.56
వైఎస్‌ఆర్ కంటి వెలుగు	62,019	54.89
వైఎస్‌ఆర్ ఆరోగ్య ఆసరా	26,389	24.89
వైఎస్‌ఆర్ చేయూత (అర్బన్)	19,144	56.98
పేదలందరికీ ఇళ్లపట్టాలు	73,951	256.98
పేదలందరికీ ఇళ్ల నిర్మాణం	73,951	949.91
వైఎస్‌ఆర్ ఆసరా (అర్బన్)	47,026	47.70

2023 జూన్‌లో....



జగనన్న విద్యా కానుక, జగనన్న అమ్మఒడి, వైఎస్‌ఆర్ లానేస్తం (మొదటివిడత), మిగిలిపోయిన లబ్ధిదారులకు పథకాల అమలు.

మొత్తం లబ్ధిదారులు : **3,48,805** మంది.
ప్రభుత్వం ఖర్చు చేసిన మొత్తం: రూ.**265.73** కోట్లు

2023 జూలైలో....



జగనన్న విదేశీ విద్యాదీవెన, వైఎస్సార్ నేతన్న నేస్తం, ఎంఎస్‌ఎంఈలకు రాయితీలు, జగనన్న తోడు, వైఎస్సార్ సున్నావడ్డీ, వైఎస్సార్ కళ్యాణమస్తు/షాదీతోఫా

మొత్తం లబ్ధిదారులు : **6,55,458**
ప్రభుత్వం ఖర్చు చేసిన మొత్తం : రూ.**440.24** కోట్లు

2023 మార్చిలో

జగనన్న వసతి దీవెన (రెండవ విడత), ఎంఎస్ఎంఈలకు రాయితీ

మొత్తం లబ్ధిదారులు : **41,498**
ప్రభుత్వం అందజేసిన మొత్తం: రూ.**259.85** కోట్లు

2023 మేలో....

వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ ఉచిత పంటల బీమా, జగనన్న విద్యాదీవెన (మొదటి విడత), వైఎస్సార్ కళ్యాణమస్తు/షాదీతోఫా (మొదటివిడత)

మొత్తం లబ్ధిదారులు : **7,23,990**
ప్రభుత్వం అందజేసిన మొత్తం: రూ.**415.43** కోట్లు